

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

గురువారం 22, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## దేశంలో మౌలిక విలువల
# విధ్వంసం

- ఇదే పాలన కొనసాగితే సంక్షోభం
- ఒక్క వేటుతో ప్రజాస్వామ్యాన్ని చంపలేదు
- స్కిల్, మేకిన్ ఇండియాల ప్రస్తావన ఇప్పుడేది?
- మనకేంటి? అనే భావన నుంచి బయటపడాలి
- 'ద క్రూకుడ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా' పుస్తక రచయిత పరకాల ప్రభాకర్
- కేంద్ర ప్రభుత్వ విధ్వంసకర విధానాలు-విషాద పరిణామాలు'పై సదస్సు



వనం నాగయ్య, కెరటం న్యూస్

"దేశంలో మౌలిక విలువలకు విరుద్ధ పాలన కొనసాగుతుంది. ఇలాంటి పాలన చేసే వారికి పాలించే హక్కులేదు. ఇదే కొనసాగితే దేశం సంక్షోభంలో కూరుకు పోతుంది.." అని 'ద క్రూకుడ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా (నవీన భారతపు వంకర కలప) పుస్తక రచయిత పరకాల ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పౌర సమూహము (సీసీఏ) ఆధ్వర్యంలో ఖమ్మంలోని భక్త రామదాసు కళా క్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ విధ్వం సకర విధానాలు విషాద మిగతా 2లో..



## మద్దతు ధరల చట్టం కోసం
# పోరాటం..

### తెలంగాణలో ఏటా రూ.30వేల కోట్లు పత్తి రైతుకు నష్టం

- ఏపీలో ఒక సీజన్‌లో రూ.14వేల కోట్లు వరి రైతుకు లాస్
- 9 పంటలను కిలో కూడా ప్రభుత్వం ఖరీదు చేయలేదు
- పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగినా ధరల్లో మాత్రం క్షీణత
- ఆలిండియా కిసాన్ సభ జనరల్ సెక్రటరీ విజ్జూ కృష్ణన్

2వ పేజీలో..



## సుడా చైర్మన్‌కు
# సత్కారం

3వ పేజీలో..

## జీవిత పరమార్థం తెలుసుకోవడానికి
# ఆధ్మాత్మికతను మించినది లేదు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మనిషి తనలోకి తాను పయనించడానికి, జీవిత పరమార్థం తెలుసుకోవడానికి ఆధ్మాత్మికతను మించిన మరో మార్గం లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని నేడు ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం స్తంబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మంత్రి దంపతులు పువ్వాడ అజయ్ కుమార్, వసంత లక్ష్మి గార్లు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రోటరీ నగర్‌లోని మిగతా 2లో..



# దేశంలో మౌలిక విలువల విధ్వంసం

(మొదటిపేజీ తరువాయి..)

పరిణామాలు'పై సదస్సులో ఆయ మాట్లాడారు, బడారేళ్లుగా దేశంలో పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఆ భయంతోనే 'ద క్రూకుడ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా' పుస్తకాన్ని రాశానన్నారు. మణి పూర్ మండిపోతుంది... గంగానదిలో శవాలు తేరా యన్నా పాలకులకు చీమకుట్టినట్టు లేదని విమర్శించా రు. అన్నతులు, ఆక్సిజన్, పడకలు లేక వందలాది మంది చనిపోతున్నా... దేశంలో ఎక్కడో ఏదో జరుగు తుంది? అంటే మనకెందుకులే అనుకుంటే దేశం సంక్షోభంలో కూరుకుపోతుందని హెచ్చరించారు. దేశంలో మౌలిక విలువలకు విరుద్ధ పాలన కొనసాగు తుందున్నారు. పాలించే వారికి పాలనా హక్కులేద న్నారు. మౌలిక విలువలను విధ్వంసం చేస్తున్న వారి నుంచి కాపాడటానికి ఎలాంటి శషబిషలు లేవన్నారు. బ్రిటిష్ ఎకానమీని సైతం అధిగమించి ప్రపంచంలోనే అభివృద్ధి రెండుతున్న దేశాల్లో దేశం ఐదో స్థానంలో ఉందని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2019 నుంచి కిందపడుతూ ఉన్న ఆర్థిక వ్యవస్థ ఎలా మరో దేశాన్ని అధిగమిస్తుందని ప్రశ్నించారు. ప్రపం చంలోనే 17-24 సంవత్సరాల యువత ఎక్కువగా దేశం మనదన్నారు. అటువంటి యువతలో శిక్షణ, నేర్పరితనం లేకుండా నూటికి 245% మంది నిరు ద్యోగంలో మగ్గుతున్నారని తెలిపారు. పౌష్టికాహారం లేకుండా మలమల మాడుతున్న వారు ప్రపంచంలో 27% మనదేశంలోనే ఉ 'న్నారని చెప్పారు. వ్యవసా యం వదలలేని వారి సంఖ్య, ఉపాధిహామీ పథకం జాబ్కార్డులకు దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య ఎక్కువవుతుందన్నారు. 2015లో 102 ఉన్న బిలియ నీర్ల సంఖ్య ఇప్పుడు 145 కు పెరిగిందని, 84% వ్యవసాయదారుల ఆదాయం క్రమేణా తగ్గుతుం దని విశ్లేషించారు. అయినా ప్రపంచంలో అతివేగంగా అభి వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దేశ పౌరసత్వం కులం, మతం, ప్రాంతం, భాషాప్రాతిపదికన రాలేదన్నాను. అడిగేవారు లేరుగా అని ఓ రాష్ట్రం తగలబడుతుంటే చూస్తు ఊరుకోవాలంటే ఎంత ధైర్యం ఉండాలని ప్రశ్నించారు. ఇలానే చూస్తూ ఉంటే మణిపూర్ విధ్వంస జ్వాలలు దేశంలోని మిగతా రాష్ట్రాలకూ పాకవచ్చు అని హెచ్చ రించారు. ఒకటి రెండు సీట్లు, పదవుల కోసం రాజకీ య బేరసారాలకు పార్టీలు దిగజారుతున్నాయని తప్పుబ ట్టారు. ఒక్కవేటుతో ప్రజాస్వామ్యాన్ని చంపే రోజులు పోయాయని, డెమాక్రసీని హతమార్చే పద్ధతులు మారా యని స్ఫురణలో పెట్టుకోవలన్నారు. మేము లౌకికవా దులమన్న శక్తులు ఇప్పుడు సెక్యులరిజం గురించి మాటమాత్రమైనా ఉచ్ఛరించడం లేదన్నారు. కేంద్ర మంత్రి మండలిలో ఒక్క ముస్లిం కూడా లేడని, లోక్సభ, రాజ్యసభ పార్లమెంటరీ పార్టీలోనూ ఒక్క ముస్లిం లేదని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్లో 219 మంది ముస్లింలుంటే బీజేపీ ఒక్క ముస్లింకు కూడా టిక్కెట్ ఇవ్వలేదన్నారు. గుజరాత్లోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. తిరస్కార్ పురస్కార్- పరిష్కా ర్- సంస్కార్ పద్ధతులను లీకేపీ ముస్లింల విషయంలో అనుసరిస్తోందన్నారు. స్కిల్ ఇండియా, మేకిన్ ఇండి యా, గుజరాత్ మోడల్ లాంటి విషయాల గురించి ఇప్పుడే బీజేపీ నాయకుడు మాట్లాడటం లేదేమి? అని ప్రశ్నించారు. బేటి బచావ్ - బేటీ పడావ్' నిధుల్లో 75% ప్రకటనలకే పోయాయంటే ప్రచారానికి కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తుందో. అర్థమవుతుంద న్నారు. విధ్వంసక విధానాలతో పాలిస్తున్న బీజేపీ కర్ణాటకలో ఓడిపోలేదని, క్రితం ఎన్నికల్లో వచ్చినట్లు గానే ఈసారి కూడా ఆ పార్టీకి 30% ఓట్లు లభించా యంటే.. లోతుగా వెళ్లిన ఈ జాఢ్యం ఎన్నికలతో పోయే ది కాదని గ్రహించాల్సిందిగా హెచ్చరించారు. డాక్టర్ యలమంచిలి నాగమణి సభికులకు ఆహ్వానం పలుకు గా ఇవీ రమణ సభా నిర్వహణ బాధ్యతలు చూశారు, దేవిరెడ్డి విజయ్ వందన సమర్పణ గావించారు. ఈ సదస్సులో డాక్టర్లు యలమంచిలి రవీంద్రనాథ్, గోపీనాథ్, రవిమారుత్, స్పర్శ భాస్కర్ పాల్గొన్నారు.

# మద్దతు ధరల చట్టం కోసం పోరాటం..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పంటల మద్దతు ధరల కోసం పోరాటానికి సమాయత్తం కావాలని ఆల్ ఇండియా కిసాన్ సభ జనరల్ సెక్రెటరీ విజ్జూ కృష్ణన్ పిలుపునిచ్చారు. మద్దతు ధరలు లేక తెలంగాణలో ఏటా రూ. 30 వేల కోట్లు పత్తి రైతులు నష్టపోతున్నారని, ఆంధ్రప్రదేశ్లో ఒక సీజన్లో వరి రైతులు రూ.14వేల కోట్లు లాస్ అవుతున్నారని తెలిపారు. 9 పంటలను ప్రభుత్వం ఒక కిలో కూడా ఖరీఫ్ చేయట్లేదని పేర్కొన్నారు. పంట ఉత్పత్తి ఖర్చులు పెరిగినా ధరల్లో ఏమాత్రం పెరుగుదల లేని ఫలితంగానే రైతుల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని వాపోయారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజ్జూ కృష్ణన్ మాట్లాడారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు రకరకాల హామీలు ఇచ్చిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తక్కువ ధరలకు ఇస్తామని, పంట రుణాలు, పంటల బీమా అమలు చేస్తామని ప్రకటించిందని వివరించారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. ఆమెను ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 200 పని దినాలు కల్పిస్తామని బీజేపీ చెప్పిందన్నారు. ఇవేవీ లేకపోవడంతో 9 ఏళ్లలో లక్షకు పైగా రైతుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయని తెలిపారు. రెండున్నర లక్షల మంది వలస కార్మికులు బలవన్మరణాల పాలయ్యారని వివరించారు. మొత్తంగా నాలుగు లక్షల మంది రైతులు, కూలీలు ఆత్మహత్యల పాలైనా బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని స్పష్టం చేశారు. పంటల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్న మద్దతు ధరలు మాత్రం పెరగడం లేదని పేర్కొన్నారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల్లో వరికి క్వింటాల్ కు రూ.2,183, పత్తికి రూ.6,620 గా పేర్కొంది అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం వరికి రూ.2, 860 మద్దతు ధరగా తెలిపారు. ఏ పంటైనా ఉత్పత్తి ఖర్చుపై 50 శాతం పెంపుతో మద్దతు ధరలు ఉండాలని స్వామినాథన్ కమిటీ సిఫారసులు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ దీనికి భిన్నమైన పరిస్థితులు ఉండడంతో ఒక సీజన్లోనే రూ. 14 వేల కోట్లు ఆంధ్రప్రదేశ్ వరి రైతులు నష్టపోయిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో క్వింటా పత్తి ఉత్పత్తి ఖర్చు రూ.11వేలు కాగా కేంద్రం చెల్లిస్తుంది మాత్రం రూ. 6000 మాత్రమేనని తెలిపారు. ఇలా ప్రతి క్వింటాకు రూ.పదివేల వరకు పత్తి రైతులు నష్టపోతున్నారని, ఒక తెలంగాణలోనే ఏటా పతి రైతులు రూ. 30 వేల కోట్లు నష్టపోతున్నట్లు విజ్జూ కృష్ణన్ స్పష్టం చేశారు. అందుకే మద్దతు ధర కోసం ఓ చట్టం ఉండాలి.. ఆ చట్టం కోసం పోరాటం జరుగుతుందని పేర్కొన్నారు. రుణ మాఫీ డిమాండ్ పై కేంద్రప్రభుత్వం స్పందించడం లేదన్నారు. 9 పంటలకు పది శాతం కూడా ఖరీదు లేదని తెలిపారు. విద్యుత్ చట్టంలోనూ మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. పైలెట్ ప్రాజె క్టుగా ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించారన్నారు. ఒక్క హెక్టారు పంట ఉత్పత్తికి నెలకు రూ . 7000 విద్యుత్ బిల్లు రైతులు చెల్లించాల్సి వస్తుందని వివరించారు. అటవీ పరిరక్షణ చట్టంలోనూ మార్పులు తీసుకొచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ మార్పులపై 2020 జరిగిన పోరాటంలో 750 మంది చనిపోయారని చెప్పారు. వీటన్నింటిపై సంయుక్త కిసాన్ మోర్చా పోరాటాలకు పిలుపునిచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాల్లోని ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చామన్నారు. ఇప్పటికే ఏప్రిల్ 5 6 తేదీల్లో ర్యాలీలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సెప్టెంబర్ నుంచి పాదయాత్ర, జాతాలు, ర్యాలీలు నిర్వహిస్తామని వివరించారు. కార్మికులు, వ్యవసాయ కార్మికుల తో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. సీసీఐ కొనగోళ్లతో పాటు కమర్షియల్ క్రాప్ బోర్డుల ఏర్పాటుకు డిమాండ్ చేశారు. కేరళలో కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరపై క్వింటాకు రూ. 800 బోనస్ ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇవేవీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం గో రక్షణ పేరుతో ముస్లిం, క్రిస్టియన్ల పై దాడులు చేస్తుందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఈనెలాఖరు నుంచి ఉద్యమాలు చేపడతామని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఇంద్ర పంటల బీమా పథకం, పంట రుణాల మాఫీ, 35 నుంచి 40శాతం ఉన్న కౌలు రైతులకు రైతుబంధు, రైతు బీమా, పంట నష్టపరిహారం వర్తింపజేయడం కోసం పోరాడుతామని వివరించారు. 11 లక్షల ఎకరాల పోడు రైతులకు, గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జీవిత పరమార్థం తెలుసుకోవడానికి ఆధ్యాత్మికతను మించినది లేదు

(మొదటిపేజీ తరువాయి..)

గుడ్ షెఫరడ్ చర్చ్, తుమ్మలగడ్డలోని మజీద్- ఏ- అస్టాబల్ లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి పువ్వాడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆది నుండి అన్ని మతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ లౌకిక స్ఫూర్తిని ప్రదర్శిస్తున్నదని, 'భిన్నత్వంలో ఏకత్వమే' ఈ దేశానికి బలం అని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆ దిశగా అన్ని మతాల భక్తి, ఆధ్యాత్మిక క్షేత్రాల పురోగతికి చేయూతనిస్తున్నారు. తద్వారా తెలంగాణ రాష్ట్రంలో 'గంగా జమునా తెహజీబ్' వర్ధిల్లుతున్నదన్నారు. భిన్న మతాల భక్తి, ఆధ్యాత్మక రంగాల వైభవానికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యాచరణ, వేదహిత-వేద పాఠశాల సాంప్రదాయ విద్యకు ఆదరణ, గౌరవం కరువవుతున్న నేపథ్యంలో తెలంగాణలోని వేద పాఠశాలలకు ఆలంబనగా రూ.2.00 లక్షలు ఆర్థిక సహాయం అందించే పథకం ద్వారా అందిస్తున్నరన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణకు నెలకు రూ.2,500 చొప్పున 1805 దేవాలయాలకు చెల్లించేవారని, కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 1840 దేవాలయాలకు ఈ పథకాన్ని వర్తింపచేయడంతో మే 2023 నాటికి ఈ పథకం కింద లబ్ధి పొందే దేవాలయాల సంఖ్య 3,645 కు చేరిందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ 75 లక్షలను మంజూరు చేసిందని, అపర కర్మ భవనం, మధిర పట్టణంలో బ్రాహ్మణ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ 73 లక్షలు మంజూరు చేసిందని వివరించారు. దేశమే అబ్బుర పడే యాదాద్రి దేవాలయంను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆలోచనలకు ప్రతిరూపంగా వాస్తు శిల్పులు, స్థపతులు, ఆధ్యాత్మికతకు అద్దంపట్టేలా రాతి దేవాలయ నిర్మాణాన్ని చేశారని, వైష్ణవ సాంప్రదాయానుసారం పాంచరాత్ర ఆగమశాస్త్రోక్తంగా ద్రవిడ వాస్తుశైలికి జీవం పోసిన కాకతీయ, పల్లవ, హొయసాల, చాళుక్య శిల్పకళా నైపుణ్యాల మేళ వింపుగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం రూపుదిద్దుకుందన్నారు.

**అధికారికంగా రంజాన్ వేడుకలు.. తోఫాలు..:** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రంజాన్ పండుగ నిర్వహణ. గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా నిలిచిన తెలంగాణ సంస్కృతి, సామాజిక స్వరూపాన్ని మరింత ద్విగుణీకృతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, మొహర్రమ్, పీర్ల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమైపోయిందన్నారు. అనేక దర్గాలకు హిందువులు సైతం వెళ్తారని, దేశంలో మైనారిటీలుగా గుర్తింపు పొందిన ముస్లింలకు భరోసానిస్తూ వారి సాంప్రదాయాలను, విశ్వాసాలను గౌరవిస్తూ రంజాన్ పండుగను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. అదే విధంగా 2015 నుండి ప్రతీ ఏటా రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో దావత్-ఇ-ఇఫ్తార్ కార్యక్రమాన్ని, 2017 నుండి పేద ముస్లింలకు గిఫ్ట్ ప్యాకెట్ల రూపంలో బట్టల పంపిణీ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నదన్నారు.

**షాదీ ముబారక్ పథకం:** రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లిం మైనార్టీ ఆడ పిల్లల వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించే సదుద్దేశంతో 2014 అక్టోబర్ 2 నుండి షాదీ ముబారక్ అనే ప్రయోజనాత్మకమైన పథకాన్ని ప్రారంభించి ఈ పథకం కింద షాదీ సమయంలో వధువుకు రూ. 1,00,116 లను ప్రభుత్వం ఆర్థిక సహాయంగా అందిస్తున్నదని, గడిచిన 9 ఏళ్ళలో 2,55,518 మంది పెళ్లిళ్లకు 2,130.95 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. ముస్లిం అనాథల కోసం తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో 39 కోట్లతో అనీస్ ఉల్ ఘుర్ నిర్మిస్తున్నారని, ఆయా పనులు చివరి దశలో ఉన్నాయని పేర్కొన్నారు. ముస్లింల ప్రార్థనా స్థలాలు అయిన మసీదులు, మదర్సాల్లో ఉండే ఇమామ్, మౌజమ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ. 5,000ల గౌరవ వేతనాన్ని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 10 వేల మందికి ఈ గౌరవ వేతనాన్ని అందిస్తూ సమాజంలో వారికి గౌరవప్రదమైన హోదాను, గౌరవాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. హజ్ యాత్రికులకు ప్రయాణ ఏర్పాట్లు, యోగక్షేమాలను చూసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించిందని, మక్కా, మదీనాలకు హజ్ యాత్రను నిర్వహించే నిమిత్తం రాష్ట్ర హజ్ కమిటీకి ప్రభుత్వం రూ.3 కోట్ల గ్రాంటును ఇచ్చిందన్నారు.

**అధికారికంగా క్రిస్మస్ పండుగ..:** రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రతీ ఏటా రాష్ట్ర వ్యాప్తం అధికారికంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని, క్రిస్మస్ విందులు ఎర్పాటు చేస్తున్నదన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని చర్చిలలో ఒక్కో చర్చికి రూ. 2 లక్షల చొప్పున కేటాయించి క్రిస్మస్ విందులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ప్రతి ఏడాది పేద క్రైస్తవులకు కొత్త బట్టలను పంపిణీ చేస్తు 2022 క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2.85 లక్షల మందికి క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.



# సిపిఎం సీనియర్ నాయకులు గురవయ్య మృతి

- నివాళులర్పించిన బి.వెంకట్, బండి

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

మండలంలోని పొన్నెకల్లు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు వరగాని గురవయ్య(98) బుధవారం మృతి చెందారు.గురవయ్య మృతదేహంపై వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కార్యదర్శి బి.వెంకట్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ లు ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొన్నెకల్లులో సిపిఎం పార్టీ అభ్యున్నతికి గురవయ్య చేసిన కృషిని కొనియాడారు. మృతునికి ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. గురవయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్,నాయకులు నల్లుపునేని అప్పారావు,వరగాని మోహన్ రావు,కోటి శ్రీనివాసరావు,కొత్త శ్రీనివాసరావు, తమ్మినేని కోటేశ్వరరావు,కత్రం ఉపేందర్,సర్పంచ్ తాటికొండ సుదర్శన్, సిపిఐ నాయకులు తేలపూడి కిషన్ రావు,డివైఎఫ్ఐ నాయకులు జక్కంపూడి కృష్ణ,పాషా,నరేష్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో నేడు కీర్తిశేషులుఎఎ స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ సార్ గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ.. జయశంకర్ సార్ కలలు కన్న తెలంగాణ రాష్ట్ర ప్రతి ఆశయాన్ని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం చేస్తున్నారంటూ జయశంకర్ సార్ యొక్క ఆశయాలు నెరవేరుస్తున్న సుపరిపాలన కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అందిస్తుందని, వారి ఆశయాలు నెరవేర్చడమే వారికి ఘనమైన నివాళులు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఉద్యమకారులు ఉప్పల వెంకట రమణ, లింగబోయిన సతీష్, షేక్ నాగుల మీరా, గొట్టిముక్కల శ్రీనివాస్, అసిఫ్ అహ్మద్, నేమలికొండ వంశీ, రాజేష్, మధిర నియోజకవర్గ నాయకులు మీగడ శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, వైరా నియోజకవర్గ నాయకులు పోగుల శ్రీను, పాలేరు నియోజకవర్గ నాయకులు మద్దెల విజయ్, పాలేపొంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# సుడా చైర్మన్‌కు సత్కారం..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సుడా చైర్మన్ గా 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బుధవారం గట్టయ్య సెంటర్ లోని సుడా కార్యాలయంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం రియాల్టర్స్ అసోసియేషన్ సభ్యులు,ఖమ్మం సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు క్రెడై అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో గరికిపాటి ఆంజనేయ ప్రసాద్,తుంపాల కృష్ణ మోహన్,రాము, బండి కిషోర్,వాసిరెడ్డి నాగేశ్వర్ రావు, మన్నేటి నాగేశ్వరరావు,సంగి రెడ్డి,ఆకుల శేకర్,లక్ష్మి నరసయ్య,నాగరాజు,సోమ సత్యనారాయణ మరియు రియాల్టర్స్ అసోసియేషన్ సభ్యులు సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు క్రెడై అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవనంలో యోగాతో ఆరోగ్యం



- జడ్పీ సీఈవో ఇంజం అప్పారావు
- అరవింద యోగా కేంద్రంలో అట్టహాసంగా యోగా వేడుకలు

ఖమ్మం, జూన్ 21, కెరటం న్యూస్

ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉండటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, అటువంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా.. నిత్య జీవనంలో యోగతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని జడ్పీ సీఈవో ఇంజం అప్పారావు అన్నారు. ఉపాధ్యాయులు దండా లక్ష్మణరావు, బండి ఉష, నేతృత్వం లో నెలకొల్పిన "అరవింద ఉచిత యోగ శిక్షణ కేంద్రంలో" అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ సీఈవో ఇంజం అప్పారావు పాల్గొని ప్రసంగించారు. సంపూర్ణ ఆరోగ్యానికి శారీరక శ్రమ ఎంతో అవసరమని యోగా ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చని అన్నారు. గత 17 సంవత్సరాలుగా ఖమ్మం నగరంలో ఉచితంగా యోగ శిక్షణ ఇవ్వడం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు శిక్షణ పొందుతున్న వారికి ప్రోత్సాహకంగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం, అరవింద యోగా ట్రస్ట్ నిర్వహకులు దండా లక్ష్మణరావు, బండి ఉష, ఆత్మజ్యోతి, ఒక్కపుడి శ్రీనివాసరావు, రేణుక, వేముల సీతీష్, రమేష్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# 'విజయ' కాలేజీలో ఘనంగా ఇంటర్నేషనల్ యోగా డే



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు ఇంటర్నేషనల్ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక యోగా గురువు సురేష్ కుమార్, వారి బృందం రజిని, మాధవి లత విద్యార్థినీ విద్యార్థులకు యోగ యొక్క విశిష్టతను తెలియజేసి, వారిచే యోగాసనాలు చేయించారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ పి విజయలక్ష్మి వేడుకను ప్రారంభించి యోగా అనేది మన దైనందిన జీవితంలో ఒక రెగ్యులర్ యాక్టివిటీగా ఆచరించాలన్నారు. మన శరీరాన్ని, మనస్సుని అనుసంధానం చేయడంలో యోగ ఎంతో దోహదపడు తుందని చెప్పారు. విద్యార్థులు వారియొక్కకాన్స ట్రేషన్, థింకింగ్ ఎబిలిటీ మరియు మైండ్ పవర్ ని యోగా ద్వారా పెంపొందించుకోవచ్చు అని తెలియజేశారు. ఇంటర్నేషనల్ యోగ దినాన్ని తమ కళాశాలలో క్రమంతప్పకుండా నిర్వహిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జానుబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వి చిన్నయ్య, ఫస్ట్ ఇయర్ హెచ్ వై డి సాజిదా బేగం అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఫరీద్ బాబా మరియు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## వీరమ్మ మృతి పార్టీకి తీరని లోటు: నున్న

**నేలకొండపల్లి:** సిపిఐ(ఎం) సానుభూతిపరురాలు గోగినేని వీరమ్మ(102) మరణం పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు గోగినేని వెంకయ్య మాతృమూర్తి గోగినేని వీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. బుధవారం వీరమ్మ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోగినేని వీరమ్మ కుటుంబమంతా పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో గ్రామంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆమె కుమారులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుతం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, నాయకులు వై విక్రం, మాదినేని రమేష్, భూక్య వీరభద్రం, గొడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, గోగినేని వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవ్యాలయంలో ఘనంగా అధ్యాత్మిక దినోత్సవం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో మంగళవారం ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇ సందర్భంగా మేళ్లచెరువు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ది. 21-06-2023, బుధవారం నాడు "ఆధ్యాత్మిక దినోత్సవం" జరుపుతున్న శుభవేళ శ్రీ వాసవీ కన్యకా పరమశ్వరీ దేవ్యాలయము, గుట్టల బజార్, ఖమ్మంలో మనం కూడా శోభాయమానంగా జరుపుకోవాలని నిర్ణయించుకుని ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. కలియుగంలో అమ్మవారికి ప్రీతి పాత్రమైన నామస్మరణలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొంది, సకాలంలో ఋతు పవనాలు స్పందించాలని, ప్రకృతి కరుణించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా వుండాలని కోరుకుంటూ ఉదయం 8గంటలకు "గణపతి పూజ వరుణ హెూమము" దేవ్యాలయ ప్రాంగణము నందు నిర్వహించుచున్నమని తెలిపారు. అనంతరం మహిళా భక్తులచే "శ్రీ లలితా సహస్ర నామ సహిత సామూహిక కుంకుమార్చన నిర్వహించుచున్నాము. పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొని అధిక ఉష్ణతాపం నుండి ఉపశమనం పొందాలని సకాలంలో వర్షాలు వర్షించాలని నిర్వహించు కార్యక్రమంలో అందరూ పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావడం ఆనందంగా ఉందని అన్నారు.

# కమ్యూనిస్టులకు పూర్వ వైభవం

- బిజెపి మూడవసారి అధికారంలోకి వస్తే దేశం విచ్ఛిన్నం
- బిజెపిని ఎదిరించే దమ్ము కమ్యూనిస్టులకే ఉంది



**నేలకొండపల్లి:** పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ నవతెలంగాణ నేలకొండపల్లి 21 ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులకు పూర్వ వైభవం రానున్నదని సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ అన్నారు. బుధవారం మండలంలోని మండ్రాజుపల్లి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రెండవ రోజు జరిగిన పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ప్రిన్సిపాల్గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు అనే అంశంపై ఆయన కార్యకర్తలకు తరగతి బోధించారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలపై సామ్రాజ్యవాద దేశంగా తన ఆధిపత్యాన్ని చెలాయించిన అమెరికాపై కమ్యూనిస్టు దేశం చైనా అన్ని రంగాలలో గెలిచి అగ్రభాగాన నిలిచిందన్నారు. సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ దేశాలను కమ్యూనిస్టు దేశాలు శాసిస్తున్నాయన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కట్టబెడుతుందని విమర్శించారు. గతంలో కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు వేరువేరుగా ఉండి రాజకీయ నాయకులకు కాంట్రాక్టర్లు పరోక్ష సహకారం అందించేవారన్నారు. నేడు కాంట్రాక్టర్లే రాజకీయాలలో చేరి తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు రాజ్యాంగాన్ని, చట్టాలను భ్రష్టు పట్టిస్తూ దేశ రాజకీయాలను విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. మోడీకి మిత్రుడుగా ఉన్న ఆదాని ఆస్తులు మోడీ సహకారంతో 30 వేల కోట్ల నుండి 13 లక్షల కోట్ల చేరుకొని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ధనవంతుల జాబితాలో రెండవ స్థానంలో నిలిచారన్నారు. పన్నుల రూపంలో పేదలనుండి దోచుకున్న సొమ్ములను ప్రధాని మోడీ కార్పొరేట్లకు పంచి పెడుతున్నారు. మోడీ పాలనలో దేశంలో ఆర్థిక అసమానతలు భారీగా పెరిగాయన్నారు. వ్యవసాయపరంగా, పారిశ్రామికంగా, ఆర్థికంగా దేశాన్ని దివాలా తీయించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ భయంకరంగా తయారైందన్నారు. పేదోడి పరిస్థితి నానాటికి దిగజారుతున్న పెద్దోళ్ల ఆస్తులు మాత్రం అనూహ్యంగా పెరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయంగా నిత్యవసర సరుకుల ధరలు భారీగా తగ్గిన మనదేశంలో మోడీ భారీగా పెంచడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొద్దిపాటి ఆదాయాలు పెరిగిన, నిత్యవసర ధరల పెరుగుదలతో పేదల కొనుగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం భారీగా పెరిగిందన్నారు. 40 కోట్ల ఉద్యోగులు ఉండగా 38 కోట్లకు తగ్గిందన్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక యువత పక్కదారి పడుతూ జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే శాఖలో మూడు లక్షల 50 వేల ఖాళీలు ఉన్న వాటిని భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో బిజెపి ఉందన్నారు. ఫలితంగా సరిపడా సిబ్బందిలేక ఇటీవల కోరమండల్ ఎక్స్ప్రెస్ భారీ ప్రమాదానికి గురై 300 మంది ప్రాణాలను కోల్పోయారన్నారు. ప్రభుత్వ నియంత్రణలో లేకపోవడం చేత ప్రమాదం జరిగిందన్నారు. ప్రజా సమస్యలను విస్మరించిన బిజెపి కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛ, అలవాట్లు, ఆహార నియమాలపై నిషేధాలు విధిస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ అరాచక పాలన సాగిస్తుందన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే దేశం విచ్ఛిన్నమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపిని ఎదుర్కొనే దమ్ము కమ్యూనిస్టులకే ఉందన్నారు. బిజెపిని ఓడించకుండా దేశాన్ని బాగు చేయడం సాధ్యం కాదన్నారు. దేశంలో రాజకీయాలు సెలవేగంగా మారుతున్నాయన్నారు. బిజెపి యేతర పార్టీలన్నీ ఏకమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో యాత్రలు కొనసాగుతున్నాయన్నారు. కమ్యూనిస్టు రాష్ట్రం కేరళలో 2, 90,000 మంది ఇల్లు లేని నిరుపేదలు ఉండగా ఏకంగా 2 లక్షల మంది లబ్ధిదారులకు 7 లక్షల 40 వేల రూపాయలతో ఒకేసారి సొంతిల్లు నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు. కేరళ తరహాలో రాష్ట్రంలో కూడా పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీతో పొత్తు కొనసాగిన ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో కమ్యూనిస్టుల సహకారం లేకుండా ఏ పార్టీ మనుగడ సాగించలేవన్నారు. గెలుపు ఓటములను శాసించే స్థితిలో కమ్యూనిస్టులు ఉన్నారనే విషయం ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. తెలంగాణలో బిజెపి అడుగుపెట్టే అవకాశమే లేదన్నారు. రానున్న ఎన్నికల్లో పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయమని అందుకు పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు పార్టీ కర్తవ్యాలపై బోధించారు. ఈ శిక్షణ తరగతులలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టేకోల వెంకన్న, రాసాల కనకయ్య, సిరికొండ ఉమామహేశ్వరి, బెల్లం లక్ష్మి, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, ఆలగడప అంజయ్య, డేగల వెంకటేశ్వరరావు, మారుతి కొండలరావు, బండి రామమూర్తి, ఇంటూరి అశోక్, రాసాల నవీన్, శీలం అప్పారావు, ఎడ్ల తిరుపతిరావు, పొన్నం శివరాజు, మందడపు మురళీకృష్ణ, పెద్దిరాజు నరసయ్య, గుగులోతు వీరు నాయక్, బలుసు ప్రమీల, దండ రాధాకృష్ణ, పొన్నం వెంకటేశ్వర్లు, కొలికిపొంగు వెంకట నరసయ్య, షేక్ ఖాజాబీ, తుమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందాల



**నేలకొండపల్లి:** 4 గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సదాశివపురంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కందాల ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు నవతెలంగాణ నేలకొం డపల్లి 2 మండలంలోని సదాశివాపురంలో నూతనంగా నిర్మించిన వైకుంఠదామం, అంగన్వాడీ కేంద్రం, కమ్యూనిటి నూతన భవనాలను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కందాలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం %ూజ% పంక్షన్ హల్, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల సర్వతో అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రజల అవసరాల మేరకు రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏతాకుల లక్ష్మి, ఎంపీటీసీ బాబురావు, ఏతాకుల భాస్కర్, చిర్రా ముక్కం టి, తిరుపతిరావు, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జ రమ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతి కుమారి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మ య్య, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, నంబూరి సత్యనారాయణ, శ్రీనివాసరావు, నాగుబండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

